సాహితీస్రవంతి

మంచికథ

— శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఎనిమిదేండ్ల వళ్ళకితం హేమచంద్రుడనే వైన ఆచార్యుడు "స్వనిరాకరణ రచితం" అనే గ్రంథంలో కథలన్నిటికీ వ్యాఖ్యానంలాంటి గల్పిక ఒకటి రచించాడు. ఆ గల్పిక ఈ విధంగా ఉన్నది:

రమణీయ అనే దేశానికి ఒక రాజుండేవాడు. ఆ రాజు కథలంటే చెవి కోసుకునేవాడు. అయన ప్రతి రోజూ తన పొయిలలో ఒక్కణ్ణి పిలిపించి అతడి చేత కథలు చెప్పించుకొని వింటూండేవాడు. ఇలా వుండగా ఒకనాడు ఒక నిష్ణాతుడైన పూజారివంశపద్మిండి. అయన పేరు నాగశర్మ. అయన భార్య పేరు సోమశ్రీ. వారికొక యీడువచ్చిన కుమార్తె ఉన్నది. ఆమె పేరు నాగశ్రీ.

రాజుగారు తనను కథలు చెప్పమనటానికి పిలిచారనగానే నాగశర్మ కంగారుపడి కంపించిపోయాడు. ఎందుకంటే అతను విడి యుస్తుడు. పరాయి కాళ్ళదగ్గిర జోడు తెరిచి మాట్లాడలేడు. అదీకాక అతనికి కథ తేలియకపోవు. నాగశ్రీ తన తండ్రి కంగారుమాపి కారణమడిగి తెలుసుకుని. "ఇంతేనా! నీకు మాటగా నేను రాజుగారివద్దకు వెళ్ళి కథలు చెప్పి వస్తాలే!" అన్నది.

నాగశ్రీ ధైర్యంగా రాజుగారికి కబుర్లిచ్చింది. ఆమె ఎవరో, ఎందుకు వచ్చిందో తెలియక రాజుగారు "ఎవరమ్మా నీవు?" అని అడిగాడు.

ఆమె రాజుగారితో ఇలా చెప్పింది: "నాపేరు నాగశ్రీ. మా తండ్రి నాగశర్మ, తల్లి సోమశ్రీ. నా తల్లిదండ్రులు దన్ను చదువు అనేవారికి ప్రధానంచేసి పెళ్ళి నిశ్చయించారు. కేవలం నా తల్లిదండ్రులు లిద్దరూ గ్రామాంతరం వెళ్ళియున్న సమయంలో తప్పుడు మాయింటికి వచ్చాడు. ఇంట్లో పెద్దవాళ్ళు లేనందున అతనికి అతిథి మర్యాదలన్నీ నేనే కక్షతంచన లేకుండా జరిపాను. ఆ రాత్రి అతను పడుకోవటానికి ఇంట ఉన్న ఒక్క మంచమూ ఇచ్చాను. నాకు పట్టిన నేలపై పడుకోవటానికి కొంచెంకూడా మనస్కరించలేదు. అందుచే అతనికి నిద్రపట్టినదాకా వేచివుండి, ఇల్లు గా మంచంమీదికి చేరాను. కాని అతను మేలుకొని నేను తన పక్కలో ఉన్న సంగతి తెలుసుకున్నాడు. ఆ తనకి ఉద్రేకం వచ్చేసింది. దాన్ని నిగ్రహించుకోవటానికి ప్రయత్నించడంలో అతను కాస్తా ప్రాణాలు వదిలాడు.

అతను చచ్చిపోయాడని తెలియగానే నాకు భయం పట్టుకుంది. అతన్ని చేతి ఇంపొసాని అందరూ అనుకుంటారు, నాకు శిక్షా తప్పదు. అందుకని ఏంచేశానంటే, అతని శరీరాన్ని తిన్న దిన్న ముక్కలుగాకోసి బాటిని రహస్యంగా పాతేశాను. నేను చేసినపని తాలూకు జాడలన్నీ తుడిచేశాకో లేదో, నా తల్లిదండ్రులు తిరిగి వచ్చారు."

ఇంతవరకు ఏని రాజు ఆశ్చర్యంతో "ఇది నిజమా?" అన్నాడు.

నాగశ్రీ నవ్వి, "మీరు రోజూ నిజమే కథలు ఎంతనిజమో ఇదీ అంతే నిజం!" అన్నది.

ఈ కథాంతం కథలో నాకు చాలా గడుసుదనం కనిపిస్తున్నది. హేమచంద్రుడు ఈ గల్పిక ద్వారా కథలో కాస్తవికత వుంటే అంతే రాణిస్తుంది. హేమచంద్రుడి కథలోని రాజుగారూ రోజూ కథలు వినేటప్పుడు కథకుణ్ణి, "ఇది నిజమా?" అని ఆశ్చర్యంతో అడిగి వుండడం. అయనచేత అలా అడిగించినది నాగశ్రీ శిల్పం! కాస్తవికత కథలన్నీ అబద్ధాలేనని అందరికీ తెలుసు. అసాధు రమణీయరాజుకూ తెలుసు, ఈ కాడు మనకూ తెలుసు. కాని దమ్ము పుట్టున్నంత సేపూ కథ వాస్తవమన్న భ్రమ ఉన్నప్పుడే కథ నిజంగా రక్తికట్టుతుంది.

హేమచంద్రుడు రాసిన కథనుంచి చెప్పుకోదగిన ఒకటి రెండు ఇతర విషయాలున్నట్టు కాకు తోస్తుంది. నాగశ్రీ చెప్పిన కథ తాలూకు విధానం గురించి తెలుస్తూనే వుంది. విషయం గురించి ఆలోచిద్దాం. ఆమె చెప్పిన కథ తీరానికి సంబంధించిందిగాని ఆలోచనకాక విషయంకాదు. అందులో ఉన్నవే రెండు పాత్రలు; రెంటి అంతస్సంఘర్షణా మనస్సంగ్రహించాం. తన తప్పు ఏమీ లేకుండా కామోద్రేకానికి గురై, నీతిలోపం దాన్ని బలాత్కారంగా అణచివెట్టిన చట్టుడు ప్రాణాలనే విడిచిపెడాడు. తిండి తింపుగా అతని చావుకు కారకురాలైన నాగశ్రీ మనిషి కాదు పాత్ర) తన మీద అకారణంగా హత్యా నేరం పడ్డ పడకుండా వుండగలందులకు అతిదారుణమైనపని చేసింది. ఈవిధంగా ఈ దిన్న కథలో హేమచంద్రుడు పాత్రల అంతర్సంఘర్షణా, నైతికవాదాలూ, సంఘక్షేమం కోసం కృషి దృష్టి, ఆత్మరక్షణాసక్తి చిత్రించాడు.

ఇంకొక అంశం కూడా మనం గమనించాలి, నాగశ్రీ చెప్పిన కథ రాజుగారికి మరొకరు విన్నా ఆశ్చర్యపడి వుండేవారేగాని, "ఇది నిజమా" అని అడిగి తెలుసుకోవలసిన అవసరం రాజుకున్నంతగా ఇతరులకుండదు. అది నిజమైనట్లయితే రచించడం చేయవలసిన బాధ్యత రాజుగారిపైన ఉన్నది. దట్టుడి చావుకు నాగశ్రీ ఎంతవరకు బాధ్యురాలన్నది రాజు నిర్ణయించాలి. నేలమీద పడుకోవటం అసహ్యం కావటంచేత దట్టుడి ప్రక్కలోకి దూరటం నాగశ్రీ తప్పే. ఆమె నేలమీద పడుకుంటే అతను చావకపోవు. కాని అతని తప్పు కొంత లేకపోలేదు నాగశ్రీ, ఒంటరిగా వున్నదని తెలిసి అతను ఆరాతి ఆ ఇంట్లో పడుకోకుండా వుండకపోయింది. తన ఆకర్షణాబలాత్కారంగా అణచుకోలేకపోయినా అతను చచ్చి ఉండడు. అతను నీతికోసం ఆత్మహత్య చేసుకున్నాడని అన్నప్పటికీ అందులో అతిశయోక్తి లేదు.

కథలో ధార్మిక పరుష్య వుండాలి. ఈనాటి కథలు చదివిన న్యాయమూర్తులూ, సమాజాన్ని పాలించే పెద్దలూ, సంఘక్షేమం కోసం కృషి చేసేవారూ కూడా "ఇది నిజమా?" అని ధర్మాన్ని నిలబెట్టాలన్న వైశాల్యం పొందాలి. అప్పుడే అది మంచి కథ.

(శ్రీతాళ్ళూరి నాగేశ్వరరావుగారిచిన "ఏడుగుండ్లవాడా! వెంకటరమణా!" అనే కథల సంపుటికి వ్రాసిన ప్రస్తావనమంది.)

బాలకథాసాహిత్య ఆవశ్యకత

ఏదేశంలో కాని, ఏ కాలంలో కాని కథలకూ బాలబాలికలకూ అవినాభావ సంబంధం ఉన్నది. కథ చెప్పండి అబ్బాయి ముద్దుముద్దుగా, కథ చెప్పండి అమ్మాయి నిద్రపోదు. "అనగా అనగా" అంటూ తాతయ్య కథ చెప్పటం ఆరంభిస్తే అన్నా హోలాలుమని ఆనందంగా అవ్వాయంగా ఆలకిస్తూ కూర్చొంటారు బాలలు.

కథలు వినటం లాగానే క్రమక్రమంగా కథలు చదవటం అంటే కూడా బాలలకు చాలాకుతూహలం. చిన్నతనంలో ఆదివిన కథలు బాలల హృదయాలపై బాగా పనిచేస్తాయి. అద్దాలంటివి వారినిర్మలహృదయాలలో అని ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తాయి.

కనుక కథలలో కేవలం కల్పనా చదువుర్చి మాత్రమే కాకుండా కొంతనీతి, ఆదర్శం కూడా ఉండటం అత్యుత్తమం. కథలు బాలబాలికల హృదయాలను ఆకట్టి, ఆసక్తి పుట్టించి ఆనందం కలిగించి, ఆమోదన కేళత్రిం చేసిగా వుండాలి. అంతేకాదు. వంతి కొంత - లోకంలోని - మంచి చెడా వెల్లడించి, అభ్యుదయమార్గం చూపించి, ప్రజలు పరిపక్వతకు ఇది సరి అని ముగించే రచయితలూ లేరు.

ప్రతి ఒక్కరూ తమకూడల సాంఘిక దృక్పథాన్ననుసరించి రచనలు సాగిస్తున్నారు. వస్తువును ఎన్నుకొనటంలో పాత్రలను తులచటంలో, సంఘటనలు సాగించడంలో ఘటనలను పుష్టిచేయడంలో ఆద్యంతాలను రూపొందించడంలో అన్నిటా, రచయితకు గల సాంఘిక దృక్పథమూ, ఆ దృక్పథాన్ని ప్రతిభావంతంగా చెప్పగల సామర్థ్యమూ లేక అమాయకత్వాన్ని వ్యక్తిపరచగల నేపుణ్యాలు కనుపడుతూనే వున్నాయి.

కవులు, రచయితలు గడుసుపాయం. కేవలం ఆత్మానందంకోసం ప్రాసలు కుమ్మేస్తూంటారు, తమ రచనల ద్వారా ఏదో ఒక ప్రభావాన్ని వారు కలిగిస్తూనే ఉంటారు. ఏదో గొప్ప లక్ష్యం తమ మన్నదంటూనే, తత్వోన్ముఖమైన లక్ష్యాన్నో, లేక నిర్లక్ష్యాన్నో ప్రదర్శించనివారూ ఉన్నారు. ఇప్పుడు పాఠకులుకూడా ఇవన్నీ తెలుసుకుంటున్నారు.

ఇవే సాహిత్య రంగంలో నేటిస్థితి. ఇరవై ఏండ్ల నాడిలా లేదు. సాహిత్యం ఇంతగా వ్యాప్తి చెందలేదు. పాఠకులసంఖ్య ఇంతగా పెరగలేదు.

ఉన్న కొద్ది మంది రచయితలు, ఎలా రచించాలి, ఏదిరచించాలి, అని తీవ్ర వాగ్వాదాలు, కొంచెం అతిగా కూడా సాగించిన రోజులవి.

శ్రీ కృష్ణారావుగారి కావ్యజగత్తు జేగంటల పీఠికలు చదివితే కలిగే భావాలివి. కళాకళాసమేనన్న సిద్ధాంతాన్ని కావ్యజగత్తులో శ్రీ కృష్ణారావుగారు నిశితంగా వివరించారు. జేగంటలలో అదే విషయమై ప్రస్తావిస్తూ 'కళకళ కోసమే'నంటే జీవిత పరమేమీ కళకన్నీ, ఆ కళజీవితం కోసమేనని అర్థం - ఈ అర్థాన్ని గ్రహించకపోవడంవల్లనే కళకళాసమే నన్న వాదాన్ని గురించి ఎంతో దుష్ప్రచారం జరిగింది. ఇంకా జరుగుతూ ఉంది" అని వ్రాశారు. రచయిత తమ పాత్రభావాలను సవరించుకుంటున్నారని దీనివల్ల అనుకోవాలి.

రచనలు కార్మికుల దృష్టిలోంచి వ్రాయవలెనా, మధ్యతరగతి దృష్టిలోంచి వ్రాయవలెనా అని వీరు శాస్త్రజ్ఞులు సమస్యలుగా ప్రస్తావించి, మధ్యతరగతి కొరకే రచనలు సాగించాలని తీర్మానించారు. బహుశా ఈ భావాన్ని కూడా రచయిత ఈ పాటికి విసర్జించే ఉంటారు.

పాఠకులనుద్దేశించి రచనలుండాలి. అన్ని తరగతులవారూ పాఠకులు ఏర్పడుతున్నారు. కథావస్తువు సమాజంలో ఏ వర్గానికి చెందినదో దానికి కావలసిన పీడిత ప్రజల జీవితాలను వారి కష్ట సుఖాలను రసవత్తరంగా వర్ణించి, పాఠకులలో విశాలమైన మానవత్వాన్ని కలిగించే రచనలు ఎంతో అవసరం. మధ్య తరగతి జీవితాన్ని గురించే ఇప్పటికీ ఎక్కువగా రచనలు వస్తున్నమాట నిజం. ఇందుకు కారణం పాఠకులు గ్రహణశక్తి పరిమితమైనందున కాదు. రచయితల పరిశీలనాశక్తి లేక తరగతుల పరధ్యానం విస్తరించకపోవటమే ఈ లోపానికి మూలం. సమస్యలైన రచయితలు ఈ హద్దులు దాటుతున్నారు. రాజకొండ విశ్వనాథశాస్త్రిగారి 'అనుసారా కథలు' 'ఆహా కథలు' ఇందుకు తార్కాణం.

కావ్యజగత్తు పరమార్థం ఏది అని సమీక్షించి, శ్రీకృష్ణారావుగారు నిష్పక్షపాతంగా చర్చించి, మధ్యతరగతి సాహిత్యలక్ష్యం అని నిర్ణయించారు. ఇదిచాలా సరియైన నిర్ణయం. రసాలు తొమ్మిది, అందులో ప్రతిరసాన్ని తిరిగి సాత్విక, రాజస, తామస గుణాలాధారంగా విభజించవచ్చు.

శృంగారంలో సాత్వికగుణం ఎలా సాధ్యమవుతుంది? "యత్రోత్కాండ మిథునవాదేశం అవాదీః కామమోహితం" అన్న వాక్యానికి వ్యాఖ్యానం ఏమి తెలియజేస్తున్నది? ఉత్కాండ మిథునం శృంగారచేష్టలలో ఉంది. బోయవాని బాణానికి బలియగు ఆ జంటలో ఒకటి మరణించింది. రెండవది విలవిలాడింది. ఈ దృశ్యం వాల్మీకి హృదయంలోని కరుణరసభావాన్ని కదిల్చింది. ఒక మహాకావ్యం ఉద్భవించింది. శృంగారం కరుణగా మారింది. రాజస ప్రకృతి నుండి పాఠకుడు సాత్విక ప్రకృతి గా మారాడు. ఈ సాత్విక స్థితికి పరాకాష్ఠ నిర్లిప్తత.

తత్వశాస్త్రానికి, కళకు దగ్గరసంబంధం వున్నది. ప్రపంచాలను లంకరూ మధ్యస్థులలో ఏకో ఒక దృక్పథంవైపు మొగ్గుచూపినవారే.

కావ్య పరమార్థం, రసమా, ధ్వని యా, లేక ఉక్తి వైచిత్రియా అని దర్శించడంలోనూ రస సిద్ధికి పటుత్వం, ప్రేక్షకుడు లేక రచయిత, పాత్రలలో వారివారి చిత్త సంస్కారాలు ఎంతవరకు దోహదకారులు అని మీమాంసలోనూ వేళ్ళనుతాత్విక ధోరణుల ప్రభావం కనిపిస్తుంది.

అసలు కావ్యంలోనూ ఇంతే.

ఫ్రాయిడ్ సిద్ధాంతానికి సన్నిహితమైనది పరిణామవాదం. సాహిత్యపరంగా ఈ పోరణి, మనుష్యత్వాలకు, పరస్పరం ఎట్ట సంబంధంలేని ఘటనల వర్ణనలకు ప్రాధాన్యం ఇస్తుంది. ఇలా ఎందుకు జరుగుతున్నది? ప్రతిపాదికి అనుగుణం అర్థాలు చెప్పవలసిన పొరబాటూ. అనాదివేనుబడిన కోర్కెలు ఈ అర్థాలు చెప్పవలసిన అవసరంలో గందరగోళంగా పరిభ్రమిస్తూ ఉంటాయి. ఇవి చిత్తవ్యవస్థ ఈ దృష్టికి ప్రతిబింబమే. ఇది రచనలలోని గందరగోళం కూడా! ఈ గందరగోళం లోపాలు అంటున్నంగా ఏదైనా నూతనవస్తువున్న దేనూ పాఠకులు గ్రహించలేరు. తత్వజ్ఞులు జిజ్ఞాసు ఉత్సుకత కలిగించటమే కథ కనవలసిన్నది.

ఇలాగే విభిన్న సాహిత్యధోరణులు వైజ్ఞా, తాత్విక ధోరణుల ప్రభావం నుండి ఈ అంశాన్ని శ్రీకృష్ణారావుగారు తమ గ్రంథాలలో సుస్పష్టంగా చర్చించారు.

ఇక పేరో, కాంట్‌ల సిద్ధాంతాల వివరణ ఈ గ్రంథాలలో మరో విశేషం.

పేరో భావవాది, కాంట్ పరతత్వవాది. ఇద్దరూ ప్రధానంగా తాత్వికులు. వీరి వారి గ్రంథాలలో ఇవన్నీ విమర్శలుకలవే. కావ్యలక్షణాలను గురించి, రామాయణ కథను గురించి చర్చించారు వారి తాత్విక భావాలకు, కళకుగల విశ్వ వాదిత్వ భావానికి ఎంతో అన్యోన్యత ఉంది.

పేరో దృష్టిలో ఒక దివ్యపదార్థం కొరకు సాధించే అన్వేషణ మానవజీవితం. ఈ అన్వేషణ కుపకరించేది తత్వశాస్త్రం. ఇందుకు ఒక పోషణం కళ.

కాంట్ పరతత్వవాది. భౌతిక ప్రపంచ వ్యవహారం మనం గ్రహించలేము. మనం గ్రహించగలిగింది భావాలను మాత్రమే. ఈ భావాలు భౌతిక విషయాలను ప్రతిబింబిస్తాయి. కాని ఇది పరిపూర్ణ ప్రతిబింబం కాదు. అది మిథ్య. అభావనుకు పరతత్వం అనేటి మం. గ్రహించడం సాధ్యం కానిది.

కామణీయకత విషయంలోనూ కాంట్ దృష్టి ఇదే!

కామణీయకత ఇంద్రియ గోచరం కాదు; విషయగుణమూ కాదు. వివిధ విషయాలమధ్య సంబంధమూ కాదు. ఇది కేవలం ఆత్మవ్యాపారం ఇదీ కాంట్ వాదం.

సాహిత్యానికి గుణత్వాన్ని కేవలం తత్వశాస్త్రం కంటే కలిగిన సంబంధాన్ని వివరించటానికి సామాన్య పరికరాల అవసరం. జటిలమైన తాత్విక భావాలను యథాతథంగా ప్రస్తావించినంత మాత్రాన చాలదు. ఇది ఎంతో కష్ట సాధ్యమైనపని. అయినా అత్యవసరం.

ఈ క్రమం తెలుగు సాహిత్యంలో జరుగుతున్నది. అందుకు శ్రీకృష్ణారావుగారి గ్రంథాలు ఎంతగానో ఉపకరిస్తాయి.

చైత్రరథం

(కథల సంపుటి)

వెల: 8-50

రచన - శ్రీ జి. వి. కృష్ణారావు

ప్రజా ప్రచురణలు, ఏలూరు

ఈ సంపుటిలో కర్మభూమి, అర్థిక్యదనీకుల్యాతి, రామరాజ్యం, మక్షికపూర్తి, స్వేచ్ఛాప్రణయి, బొమ్మరిల్లు, అమాయకులు, జనుమసుందరి అను ఎనిమిది కథలున్నాయి.

మనదేశమే అన్ని దేశాలకంటె సర్వోత్కృష్టమైనదనీ, మన ఆచారాలూ సంస్కృతి ఉత్తమోత్తమాలు అని భావించే సంకుచితత్వాన్ని అపహాస్యం చేసే కథ - కర్మభూమి.

స్వాతంత్ర్యోద్యమంలో పైలా కల్పితశిక్షలందు, ఆదరణకు ఎదురు చూస్తూ తిరిగివచ్చిన ఒక స్త్రీ, అనాదరానికి, హింసకుగురై దరిపోయిన చుట్టుటం, రెండో కథలో తప్పుపట్టు.

పల్లెటూళ్ళో, భూస్వాములు దయాదాక్షిణ్యాలవై ఆధారపడి బతికే పాలేళ్ళకష్టాలు. రామరాజ్యం అను కథలోనూ, మనుసలితనంలో కోడలుకు, కోడళ్ళచే నిర్లక్ష్యం చేయబడిన వృద్ధ విధవ - మక్షికపూర్తిలోనూ, చిత్రించబడ్డాయి.

స్వేచ్ఛా ప్రణయ సిద్ధాంతంచాటున ఇనుడికుమ్ము ఈర్ష్య, అసూయలు, 'స్వేచ్ఛా ప్రణయి' అను కథకు మూలం. బొమ్మరిల్లు, అమాయకులు, మనస్తత్వ పరిశీలనా ప్రధానమైనవి.

ఆఖరి కథ జనుమసుందరి. దానికి మూలం బ్రహ్మత్కథ. ఒక స్త్రీ ఇద్దరు పురుషులను ప్రేమించి, చివరకు అందరు మరణానికి కారణమైన విపత్కర స్థితికి దోవతీసిన ఉదంతం ఇందలివస్తువు.

ఈ కథలన్నీ రచయిత లోగడ రచించినవి. ప్రచురితమయినవి. ఇప్పుడీ సంపుటి రూపంలో వెలువడ్డాయి.

శ్రీ కృష్ణారావుగారు రచయితగా ఆంధ్రపాఠకులకు సుపరిచితులు. సాహితీ విమర్శకులుగా మాత్రమే కాక, కథారచయితగానూ వీరికి గల సామర్థ్యానికి తగు సంపుటితార్కాణం. ముఖ్యంగా జనుమసుందరి కథ పాత్రల భావచిత్రణలో రచయిత కీర్తి కి నిదర్శనం.

—బలరామమూర్తి

వెండిమబ్బు

(నవల)

కన్నడ మూలకర్త: "త్రివేణి"

అనువాదం: "కళ్యాణి"

వెల: రు. 8

ప్రచురణ: జీ. వి. తాండవ్, విజయవాడ-2

ఆంధ్ర వార పత్రికలలో మొదట వెలువడిన ఈ నవలను ఈ పుస్తకం పుస్తక రూపంలో తెచ్చారు. నవలలోని కథ క్లుప్తంగా ఇది:

సదాశివరావుగారనే ఆయన పదవన్నెగృహస్థు, ఒక పెద్ద కాఫీ తోట యజమాని. లలితమ్మగారాయన సతీమణి. వారికి అన్నింటా అనుకూల దాంపత్యం. వారి ఏకైక సంతానం ఇందిర. పట్టణ వాసానికి దూరంగా పుట్టి పెరిగిన పిల్ల. కాన్వెంటులో చదువుకుంది. ఆ తోటల పెంపకం, తల్లిదండ్రుల గారాబం, పుట్టయ్య అనే మిత్రుడు వీరి ఆదరణ పొందుతూ ఉండేవాడు. ఇందిర పుట్టయ్య ప్రేమించుకున్నారు. పుట్టయ్య ఇందిరకు తగిన వరుడు కాదని తల్లిదండ్రులు భావించారు. ఇందిర పుట్టయ్యల ప్రేమ ఫలితంగా ఇందిర గర్భవతి అయింది. ఆ విషయం తెలిసి తల్లిదండ్రులు ఆమెకు పెళ్ళి నిశ్చయించారు. పెళ్ళి రోజు ఇందిర పారిపోయింది. ఆమె ఆచూకీ తెలియలేదు. పుట్టయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందిర పారిపోయి ఎక్కడ ఉన్నదీ తెలియలేదు. ఆమె ఆచూకీ తెలుసుకోవటానికి సదాశివరావు పడ్డ పాట్లు, ఆ ప్రయత్నంలో ఆయన ఆరోగ్యం పాడవటం, ఆ తరువాత ఇందిర ఆచూకీ తెలిసి ఆమెను తీసుకువచ్చి పెళ్ళి చేయటం ఈ నవలలో ఇతివృత్తం.

ఈ నవలలో కథ కన్నా పాత్రల చిత్రణ ఉంటుంది. కథ సంక్షిప్తం. ఒక సంఘటనను చిత్రించటమే కథ లక్షణం. అయితే సంఘటనకు ప్రాధాన్యం యివ్వకపోవటం వాతావరణాన్ని, మనస్తత్వాలను చిత్రించడమ్చు, కేవలం శుభాశుభములతో కథను నడుపరదు...

...ప్రతి కథా రచయితకీ ఏకో ఒక పద్ధతి అవుతుంది. ఏ పద్ధతిలో ఇవుడక పోతే అది గొప్పపద్ధతి అవుతుంది. ఒక వ్యక్తిని ఒకే దృక్కోణంనుండే పరిశీలించి ప్రాయవచ్చు. లేక వివిధ దృక్కోణాలతో తరచిచూచి చిత్రించవచ్చు ...కథకు క్లైమాక్సు పెట్టడం మనస్తత్వాల చిత్రణ ఒక్కొక్కప్పుడు అవసరం కావచ్చు" అంటారు గోపీచంద్. (విశాలాంధ్ర. 30-12-62)

బాలల కథలు సైతం పై పద్ధతులలో రూపొందించబడినవి అవసరముంది. కథలోని పాత్రలు పక్షులై నా జంతువులైనా, మనుష్యులైనా వస్తువు బాలల హృదయాలపై విజ్ఞానాభివృద్ధి కనువైన ముద్రవేయవలసి ఉంది. చిన్నపిల్లలు మంచి గ్రహించి, చెడును వ్యతిరేకించునటి వారుగా తయారు చేయటంలో కథలు ప్రభావాత్మకంగా వుండాలి. జ్ఞానపిపాసను రేకెత్తించి, కేవలపుపట్ల గౌరవాన్ని కలిగించే విగా ఉండాలి. కథలో నీ ఆదర్శ పాత్రలు మనుకరించి, సంఘద్రోహులపట్ల విముఖతకు లగించేవిగా ఉండాలి. బాల బాలికలకు కథాప్రక్రియ స్నేహితులుగను, సహచరులుగను, సలహాదారులుగా ఉండాలి.

"చిన్న పిల్లలను"ఆకర్షించే ప్రధాన రసం అద్భుతరసం ... అంటూ శ్రీ దీక్షితులవారు ['బాలవాఙ్మయం'] అద్భుతంఅంటే భేతాళకుడు, భూతాలు, మాయలు, మంత్రాల కథలే కానక్కర లేదు. వాస్తవజీవిత చరిత్రలలో సైతం కొన్ని అద్భుతంగానే ఉంటాయి. అట్లని అవాస్తవికతకు మారుపేరు. కార్పొ కాదీ పవాసి, సాధారణకుటుంబికుడూ నైన పెపోవిచ్ ప్రేమించి నియంత కావటం; వాషింగ్‌టన్ అమెరికాస్వాతంత్ర్యానికి అనన్యస్ఫూర్తి కారకుడవటం, సాధారణ గనికార్మికుడు కృష్ణ రమ్య ప్రధాని కావటం అద్భుత విషయాలే, అయితే అవి వాస్తవ విషయాలు.

ఈ నాడు బాలబాలికలు, యువకులు డిటెక్టివ్ కథలు, నవలలు చదువుటపై ఆసక్తి కలిగియున్నారంటే అందుకు కారణం ఏమిటి? అని వారికి అద్భుతంగాను, ఆసక్తిదాయకంగాను ఉన్నవి. నిరుపయోగమైన యీ స్థితి నుండి వారిని మరలించడానికి తగినకథా సాహిత్యం ఉత్తమమైనదిగా రూపొందించవలసి వుంది.

ఈ మధ్య మద్రాస్‌లో జరిగిన బాల సాహిత్యకారుల సంఘ తృతీయ వార్షిక సమావేశం బాలసాహిత్యకారులు యుండడుకు వీ యాటకు ప్రోత్సాహకరంగా ఉంది. అట్లే ఆంధ్రప్రదేశ్‌లోని బాల సాహిత్యకారుల సమావేశం ఏర్పాటుచేసి, నూతన సాహితీ రీతులను చర్చించి, అభివృద్ధి కరమైన నిర్ణయాలు తీసుకోవలసి యున్నది. ఇందుకు మనప్రభుత్వము గాని, ప్రముఖ విద్యాప్రచార సంస్థలుగాని పూనుకొనవలసిన అవసరం యెంతైనా ఉంది.

గ్రంథ సమీక్ష

కావ్యజగత్తు జేగంటలు

ఈ గ్రంథాలలోని అంశాలను రెండు విభాగాలు చేయవచ్చు.

గత 20 సంవత్సరాలుగా, సాహిత్య విమర్శపై జరుగుతున్న వాదోపవాదాల ప్రస్తావన ఒక విభాగం.

పేరో, కాంట్‌ల తాత్విక, అలంకారిక భావాల వివరణ రెండో విభాగం.

కళకళ కోసమేనా లేక సాంఘిక ప్రయోజనంవైపా ఉన్నదా అనే అంశంపై తీవ్రవాదోపవాదాలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి.

ఆత్మానందంకొరకు, ఆత్మ సాక్షాత్కారంకొరకు మూత్రమే కళారాధన చేయాలి అని వాదించేవారు పైకి. ఇతివృత్తాలలోగా సాంఘిక సమస్యలనే తీసుకుంటున్నారు. అంతకంటె లక్ష్యం తెలంలేదు.

వ్యక్తిగత జీవిత అనుభూతులను వస్తువుగా స్వీకరించినప్పుడు పైకి, సామాజిక వాతావరణం నుండి పూర్తిగా వేరుపడటం అసాధ్యం. అది వారికి తెలుసు. కాగా తమ రచనల వలన పాఠకులలో కలిగే ప్రయోజనాలు మంచి చెడ్డలతో ప్రమేయం లేకుండా అనుభూతుల వ్యక్తీకరణకు వీరు విశేష ప్రాధాన్యం యిస్తున్నారు.

ప్రయోజన సహితమైన రచనలు చేయాలనేవారు పైకి, కేవలం పరిచారకపత్రాలుగా సాహిత్యాన్ని గ్రహించటంలేదు. అలా వ్రాసిన సందర్భాల్లో ఆ రచనలకు సాహిత్య గౌరవం లభించటంలేదు. వ్యక్తుల అనుభూతులకు, భావసంఘర్షణలకు వారూ ప్రాధాన్యం ఇస్తూనే ఉన్నారు.

ఉన్నత కళాప్రమాణాలు కాపాడుతూ, సాంఘిక ప్రయోజనం గల రచనలు చేయడంఅసాధ్యమేమీ కాదు. కన్యాశుల్కంవంటి నాటకాలు, మూలపల్లివంటి నవలలు, మహాప్రస్థానం, నాగార్జునసాగర్, అశాంతా సుందరి, పెన్నేటి పాటవంటి కృతులు-ఇంకా అనేకానేకమైన కథానికలు ఇందుకు తార్కాణం.

గత ఇరవై ఏండ్లలో తెలుగు సాహిత్యంలో పెద్ద మార్పులు వచ్చాయి, వస్తున్నాయి. కళను కళకోసమే అరాధిస్తున్నామని చెప్పుకొనే వారు ప్రస్తుతం అంతగా లేరు.

అయితే మేము ఫలాపేక్షతోనే ఈ రచనలు సాగిస్తున్నాము అంటూ కవిపత్రాలు, కృష్ణాజిల్లా

* * *

జాబిల్లి

(పిల్లల కథల శేషాలసంపుటి)

సంపాదకులు:

వేదిది నాగేంద్రప్రసాద్,

వెల: 75 న. పై

ప్రతులకు: వేదిది నాగేంద్రప్రసాద్ గాంధీబజార్, అమలాపురం.

* * *

పాంచజన్యం (బుర్రకథ)

రచయిత: శ్రీ కె. సభా.

వెల: 25 న. పై

ప్రతులకు: సమాచార పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

జంతు వ్యాధులకు కొత్త మందు

లెనిన్‌గ్రాడ్‌లోని బొటానికల్ ఇన్‌స్టిట్యూట్ వారికి కొత్తగా ఆయొడిన్ అనే మందును కనిపెట్టారు. ఆయొడిన్, పోటాసియమ్ ఆల్కహాల్, ఈ రెండింటి, తోటా ఆ మందును తయారుచేసారు. అది మరిన టాన్సిల్స్, గొంతు ముక్కు, చెవులకు సంబంధించిన ఇతర వ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

లెనిన్‌గ్రాడ్‌లోని పశువైద్యశాలలో దానిని ప్రయోగించి పరీక్షించారు. తీర్థకోళానికీ, న్యూమోనియాకీ సంబంధించిన చాలా వ్యాధులలో అది చాలా బాగా పనిచేస్తుందని తెలిసింది.

ప్రభుత్వ కోళ్ళపెంపక కేంద్రంలో ఒకసారి కోడిపిల్లలు విపరీతంగా చనిపోతూ వుంటే ఈమందు వాడారు. అన్నిటికంగా పనిచేసింది. అలాగే ఇతర పశుపోషణ కేంద్రాలలో వాడ ఈ మందు చాలామంచివుల్ని కాపాడింది.

మరో విశేషం ఏమంటే ఈ మందు చాలా చౌక. జంతువ్యాధులకు ఇప్పుడు వాడబడుతున్న మూంటి బయాటిక్స్ మందులంటే ఎక్కువ ఖర్చు చౌకగా దీని తయారు చేసుకోవచ్చు.

దీనిని స్వదేశీ లెనిన్‌గ్రాడ్ ప్రాస్మాడార్ పట్టణాలలో విరివిగా తయారు చేస్తున్నారు. త్వరలో మే ఇతర మందుల ఫ్యాక్టరీలలో కూడ తయారు చేస్తారు.

అనపర్తిలో ఆటల పోటీలు

అనపర్తి, జూన్ 8

జూన్ 2వ తేదీన ఇక్కడ శ్రీ రామారెడ్డి పరిషత్ హైస్కూలులో పాఠశాల విద్యార్థుల సమావేశం జరిగింది. ఉపాధ్యాయ పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ కృష్ణారెడ్డిగారు జండా ప్రతిష్ఠాపన జరిపారు. తరువాత ఆటల పోటీలు జరిగినవి. మధ్యాహ్నం టీపార్టీ, మాతర్ల కార్యకర్త ఎన్నికలు జరిగాయి.

స్వీకారం

తాను వెలిగించిన దీపాలు

(కథా సంపుటి)

రచయిత: శ్రీమతి శాంతకుమారి రాజారాం

వెల: రు 2-00

ప్రతులకు:

గోదా గ్రంథమాల,

శ్రీమన్నారాయణపురం,

ఉప్పాలపాడు, దివి తాలూకా,

కృష్ణా జిల్లా.

* * *

నిరవధి సుఖత (నవల)

రచయిత:

శ్రీమతి వి. విజయలక్ష్మి

వెల: రు 4-00

ప్రతులకు: విజయ పబ్లికేషన్సు,

అబ్బ ఏమి ఎండలు!

ఆహా గణేష్ డిలైట్ ఫానులు

ఎంత విశిష్టమైనవి

ది గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, (ఎలక్ట్రికల్ డివిజన్), 64-65 నజఫ్‌పుర్ రోడ్డు, న్యూ ఢిల్లీ-15

ది గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్., సామారంగంచాక్ విజయవాడ-1. కృష్ణాజిల్లాకు ఏజెంట్లు: నవ్‌రైజ్ ఎలక్ట్రికల్స్: కాన్వెంటువీధి, విజయవాడ-1

పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి మరియు శ్రీకాకుళం జిల్లాలకు ఏజెంట్లు: మారుతీ పేపర్సు, 26-1-15 అత్మకూరివారి వీధి, విశాఖపట్నం-1

తెలంగాణా ప్రాంతమునకు ఏజెంట్లు: మధుర సాల్ ఇండియా కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, 8-2-5, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఎలక్ట్రికల్ అప్లయన్సెస్ మరియు రేడియో డీలర్లుకూడా తమ ప్రదేశములలో డీలర్‌షిప్ కొరక